



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :65 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 08 సోమవారం డిసెంబర్2025




## అభ్యర్థుల్లారా
# తస్మాత్ జాగ్రత్త

● వెన్నుపోటు వీరులతోనే అసలు ప్రమాదం ● ఎన్నికల బరిలో దిగే ముందు ఆచితూచి అడుగేయండి
● లక్షలు నొక్కేసే ముఠాలపై కన్ను పెట్టండి



**అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల నుండి అసెంబ్లీ ఎన్నికల వరకు... పోటీ చేసే ప్రతీ అభ్యర్థి చుట్టూ ఇప్పుడు 'వెన్నుపోటు రాజకీయ నాయకులు' మరియు 'నమ్మక ద్రోహులు' వల పన్నుతున్నారు. "నేనున్నాను, నా మద్దతు నీకే, నా కులపు/ఇంటి పేరు గల ఓట్లు నీకే వేయిస్తాను" అంటూ నమ్మబలికే ఈ ముఠాల కారణంగా, ఎంతో మంది అభ్యర్థులు తమ ఆస్తులు పోగొట్టుకోవడమే కాక, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు.

**'నమ్మకం' పేరుతో నయవంచన ఎలా?**

ఎన్నికలు సమీపించిన ప్రతీసారి ఈ తరహా నయవంచకులు క్రియాశీలకం అవుతున్నారు. వారి మోసపు ఎత్తుగడలు ఇలా ఉన్నాయి:

**1. పూర్తి మద్దతు ప్రకటన:**

"నిన్ను గెలిపించేంత వరకు విశ్రమించను," "నా తరపు ఓట్లు వంద, రెండు వందల సంఖ్యకు పైగానే ఉంటాయి" అని అభ్యర్థిని పూర్తిగా నమ్మబలకడం.

2

## బెంగళూరులో మరో కొత్త క్రికెట్ స్టేడియం
# నిర్మిస్తాం

భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తామని భరోసా



ఐపీఎల్ మ్యాచ్‌లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం నుంచి తరలించే ప్రసక్తే లేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఇది బెంగళూరు, కర్ణాటక ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఆయన అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు."నేను కూడా క్రికెట్ అభిమానినే. చిన్నస్వామి స్టేడియం నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లను తరలించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం. స్టేడియం ప్రతిష్ఠను కాపాడతాం" అని డీకే శివకుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా, బెంగళూరులో ప్రత్యామ్నాయంగా మరో కొత్త క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు .కిందటి సీజన్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్ గెలిచిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవాలు తీవ్ర విషాదం నింపిన సంగతి తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో, 2026 సీజన్ లో ఐపీఎల్ మ్యాచ్ లు చిన్నస్వామి స్టేడియంలో జరగకకపోవచ్చు అని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మరోవైపు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో యాజమాన్యం మారితే, జట్టు హోం గ్రౌండ్‌పై ఏమైనా ప్రభావం పడుతుందేమోనన్న ఊహాగానాలు కూడా మొదలయ్యాయి.



## చలి గుప్పిట్లో
# రాష్ట్రం

- ఒకవైపు చలి మరోవైపు ఎన్నికల వేడి
- ఎన్నికల వేడితో వేడెక్కిన రాజకీయం

2

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం రెండు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో ప్రజలు చలితో వణుకుతున్నారు. మరోవైపు, అతి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల (లేదా స్థానిక సంస్థల ఎన్నికల) ప్రకటనతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

**తగ్గుతున్న ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న ప్రచారం**

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. చలి ప్రభావం ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, నిరాశ్రయులపై తీవ్రంగా ఉంది. పొగమంచు కారణంగా ఉదయం వేళల్లో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది.

అయితే, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి రాజకీయ పార్టీల కార్యకలాపాలు ఊపందుకున్నాయి. పార్టీల అధినాయకులు, అభ్యర్థులు చలిని ఏమాత్రం లెక్కచేయకుండా ప్రచార హోరును పెంచారు. తెల్లవారుజాము నుంచే రోడ్లపైకి వస్తున్న కార్యకర్తలు, నేతలు.. సాయంత్రం, రాత్రి వేళల్లోనూ సభలు, రోడ్‌షోలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.





## తెలంగాణను
## దేశ గ్రోత్ ఇంజిన్‌గా
# మార్చడమే లక్ష్యం

హైదరాబాద్, డిసెంబర్ 07 : సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది.

2

-ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
-హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
-యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి

# అభ్యర్థుల్లారా 'తస్మాత్ జాగ్రత్త

**2. కుల/పలుకుబడి అస్త్రం:**

"మా కులపోళ్లు, మా ఇంటి పేరు గలవారు చాలా మంది ఉన్నారు," "నా రాజకీయ పలుకుబడితో ఓట్లన్నీ నీకే వేయిస్తాను" అంటూ అభ్యర్థిని మాయలో పడేయడం.

**3. ఆర్భాటపు ప్రచారం:**

రాత్రనకా పగలనకా మీటింగులు, ఆర్భాటపు ప్రచారాలు ఏర్పాటు చేసి, తాము అభ్యర్థి పక్షాన ఉన్నామని బలమైన నమ్మకాన్ని కలిగించడం.

**4. వెన్నుపోటు చర్య:**

తీరా ఎన్నికలకు ఒక రోజు ముందు (ముఖ్యంగా రాత్రిపూట), అవతలి ప్రత్యర్థి వర్గంతో గుట్టుచప్పుడు కాకుండా కుమ్మక్కైపోవడం.

**5. సొమ్ము నొక్కేయడం**

ఇరు వర్గాల నుండి అభ్యర్థులను అమాయకులను చేసి, లక్షల్లో సొమ్మును నొక్కేయడం వీరి వెన్నతో పెట్టిన విద్య. అభ్యర్థిని నిలువునా ముంచేసి, ప్రత్యర్థి దగ్గర నుంచి కావలసినంత ముడుపులు అందుకోవడం వీరి ప్రధాన లక్ష్యం.

**అభ్యర్థులకు అత్యంత కీలక సూచనలు**

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఈ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవడానికి ఆచరించాల్సిన ముఖ్య విషయాలు:

**ఆచితూచి అడుగేయండి:**

ఎవరినో నమ్ముకుని ఎన్నికల్లో దిగకండి. మాటలు, ఆర్భాటాలు చూసి ఉన్న ఆస్తులు పోగొట్టుకోకండి. ఇష్టానుసారంగా డబ్బు వెదజల్లడం లేదా కేవలం మద్యం మాయలో పడి ప్రజలు ఓట్లు వేస్తారు అని అస్సలు అనుకోవద్దు.

**ఫేస్ వ్యాల్యూ ముఖ్యం:**

గ్రామాలలో మీ వ్యక్తిగత విశ్వసనీయత, పాత సంబంధాలు, ప్రజల్లో మీపై ఉన్న గౌరవం ఎంత ఉందో వాస్తవంగా చూసుకోండి. ప్రజలు చాలా చైతన్యవంతులయ్యారన్న సంగతిని గుర్తుపెట్టుకోండి.

**నెరవేర్చాల్సిన హామీలు..ఎన్నికల తర్వాత సవాళ్లు**

ఎన్నికల్లో గెలవడమే కాదు, గెలిచాక ఎదురయ్యే సవాళ్లకు అభ్యర్థులు సిద్ధంగా ఉండాలి.ప్రభుత్వ నిధుల అనిశ్చితి గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నికల్లో మీరు పెట్టిన అన్ని నిధులు ఇవ్వచ్చు, ఇవ్వకపోవచ్చు. అభివృద్ధి చేయొచ్చు, చేయకపోవచ్చు.

**హామీల అమలు బాధ్యత**

మీరు ఎన్నికల్లో నిలబడ్డందుకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చకపోయినా, కనీసం 75 శాతం నెరవేర్చాల్సి ఉంటుంది.ఈ ఆర్థిక, రాజకీయ, పాలనాపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి మీరు సంసిద్ధమా కాదా అని బేరీజు వేసుకుని మాత్రమే ఎన్నికల బరిలో నిలబడాలి.వెన్నుపోటు మాటలు చెప్పేవారిని నమ్మి ఆర్థికంగా చితికిపోకుండా, మీ సొంత బలం, ప్రజల్లో మీ పట్ల ఉన్న నమ్మకం ఆధారంగానే ఎన్నికల వ్యూహాలను రూపొందించుకోవాలని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు

# చలి గుప్పిట్లో రాష్ట్రం

**ఓటర్ల వద్దకు చలి, చెమట:**

రాష్ట్ర రాజకీయాలపై పట్టు సాధించాలని భావిస్తున్న ప్రధాన పార్టీలు తమదైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. ప్రచారంలో నేతల చమటలు పడుతుంటే, వారికి మద్దతుగా వస్తున్న ప్రజలు మాత్రం చలితో గజగజ వణుకుతున్నారు.

ముఖ్యంగా, మారుమూల గ్రామాలలో చలి తీవ్రత అధికంగా ఉండడంతో, ఇటువంటి వాతావరణంలో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకురావడం పార్టీలకు పెద్ద సవాలుగా మారింది. చలి తీవ్రత పోలింగ్ శాతాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ ఓటర్లు పోలింగ్ రోజున కచ్చితంగా బయటకు వచ్చేలా చూడటానికి పార్టీలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.మొత్తం మీద, ఉష్ణోగ్రతలు పడిపోయినా.. ఎన్నికల వేడి మాత్రం రాష్ట్రంలో ఉత్కంఠను పెంచుతోంది.

# ఉర్సు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 7 :గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం లో జరిగిన ఉర్సుఉత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దర్గాలో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఉర్స్ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి దట్టి కప్పి, నాట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.ఈసందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యేని , ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్,జగదీష్, సల్లవుద్దీన్, అబీబ్, అంజాద్, ఇమ్రాన్, జకీర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి. అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తిరుగు లేదు. అని తన సందేశాన్ని ముగించారు.

# గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తా

సదాశివపేట, డిసెంబర్ 7 ( :

సదాశివపేట మండలంలోని బొబ్బిలిగామా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మంగలి శ్రీవిద్య ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొబ్బిలిగామ గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకెళ్తానని, 10 సంవత్సరాల కిందట గ్రామ సర్పంచ్ హయాంలో మాత్రమే గ్రామం అభివృద్ధి చెందిందని, ఇప్పుడు మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అభ్యర్థులు పడకంటి బాలరాజ్, వన్నపురం చక్రపాణి, గంజోల్ల మల్లమ్మ, సందనోళ్ళ రాజు, ఎర్రోళ్ల రేణమ్మ, కార్యకర్తలు భారీ ఎత్తుగా ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# రేజింతలో ఎన్నికల ప్రచారం

**సదాశివపేట, డిసెంబర్ 7**



రేజింతల్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఎల్లయొల్ల శ్రీనివాస్ రెడ్డి ప్రచార కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి కత్తెర గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, కార్యకర్తలు ర్యాలీల భారీ ఎత్తున పాల్గొన్నారు

# పీఎఫ్‌లో 12 శాతం కంటే ఎక్కువ జమ చేయొచ్చా? నిబంధనలు ఏం చెబుతున్నాయంటే

న్యూఢిల్లీ డిసెంబర్ 7 ( :ఉద్యోగి వృద్ధాప్య భద్రత కోసం ఏర్పాటు చేసిన పీఎఫ్ విధానం సాధారణంగా నెల జీతం నుంచి పన్నెండు శాతం కట్టాలని చెప్పుతుంది. అయితే చాలా మంది ఉద్యోగుల్లో ఒక సందేహం ఎప్పటి నుంచో ఉంది. మనం కావాలనుకుంటే ఈ పన్నెండు శాతానికి మించి కూడా పీఎఫ్‌లో డబ్బు జమ చేయవచ్చా అన్నదే ఆ ప్రశ్న. దీనికి సమాధానం అవును. ఉద్యోగి స్వచ్ఛందంగా కావాలనుకుంటే పన్నెండు శాతానికి మించి డబ్బు పీఎఫ్ ఖాతాలో జమ చేసుకోవచ్చు. ఈ అదనపు జమతో వడ్డీ కూడి భవిష్యత్తులో మరింత పెద్ద మొత్తంగా మారుతుంది. వృద్ధాప్య భద్రత మరింత బలపడుతుంది.ఇక్కడ ఒక విషయం తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఉద్యోగి ఎంత ఎక్కువ జమ చేసినా యజమానికి మాత్రం అదనపు మొత్తం చెల్లించే బాధ్యత లేదు. చట్టం అతనికి చెప్పే పరిమితి పన్నెండు శాతమే. దానికి మించి వచ్చే మొత్తం పూర్తిగా ఉద్యోగి జీతం నుంచే తగ్గుతుంది. అంటే అదనపు డబ్బునంతా ఉద్యోగి భరించాల్సిందే.పద్దెనిమిది వేల రూపాయల కంటే ఎక్కువ జీతం తీసుకునే వారికి మరో నిబంధన వర్తిస్తుంది. సాధారణంగా పీఎఫ్ కట్టు పదిహేనువేల




రూపాయల వేతన పరిమితిని ఆధారంగా తీసుకుని లెక్కిస్తారు. ఒకవేళ ఉద్యోగి నిజమైన మొత్తం జీతంపైనే పీఎఫ్ కట్టాలని కోరుకుంటే కేవలం చెప్పడం సరిపోదు. ఇందుకోసం పీఎఫ్ వ్యవస్థలో ఉన్న ప్రత్యేక నియమం ప్రకారం ప్రాంతీయ కమిషనర్ లేదా సహాయ కమిషనర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాతే పూర్తి జీతంపైన పీఎఫ్ కట్టడం ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియ వల్ల భవిష్యత్తులో ఏ వివాదం రావడానికి అవకాశం ఉండదు. పదవీ విరమణ సమయానికి పెద్ద మొత్తపు పొదుపు కావాలనుకునే ఉద్యోగులకు పన్నెండు శాతానికి మించి జమ చేయడం ఎంతో ప్రయోజనకరం. దీర్ఘకాలంలో కలిసే వడ్డీతో ఈ మొత్తాలు మరింత పెరుగుతాయి. ఆర్థిక భద్రత బలపడుతుంది. అయితే జీతం పదిహేనువేల రూపాయల కంటే ఎక్కువైతే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలి.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**సదాశివపేట, డిసెంబర్ 7 (**



ఆరూర్ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండ్ల నాగలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరూరు గ్రామంలో రోడ్లు, మురికి కాలువలు, నీటి సమస్యలు అన్నింటిని తీరుస్తానని, గ్రామాన్ని మరింత అభివృద్ధి దశలోకి తీసుకెళ్తానని ఎన్నికల ఇంటింటి ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి



**టేక్మాల్, డిసెంబర్ 7**

:మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని కాధ్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాయికోటి స్వరూప రాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు స్వరూప రాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తారని అన్నారు గ్రామ ప్రజలు ఈసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపెడతానని తెలిపారు గ్రామంలో సమస్యలపై దృష్టి సారిస్తానని అన్నారు ఏ సమస్య అయినా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని అన్నారు గ్రామంలో ఎవరికి ఏ సమస్యలు వచ్చిన ఎల్లవేళలా నెరవేరుస్తానని తెలిపారు గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఫుట్బాల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు.

# కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల... ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!

కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు.నోటిఫికేషన్ ప్రకారం, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు పాల్గొని నూతన మేయర్‌ను ఎన్నుకుంటారు. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేత, నాటి మేయర్ వి. సురేష్ బాబును పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు.ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలల్లో ముగియనుండటంతో, నగర అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి మేయర్‌ను ఎన్నుకోవడం అనివార్యంగా మారింది.ఇదిలా ఉండగా, తనను పదవి నుంచి తొలగించడాన్ని, ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై ఈ నెల 9న విచారణ జరగనుంది. కోర్టు తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# కన్నుల పండుగగా అయ్యప్పస్వామి పడిపూజ

## -పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దంపతులు









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
హరి హర సుతనే అయ్యప్ప.. స్వామియే శరణం అయ్యప్ప.. స్వామీ శరణం అయ్యప్ప శరణం.. అంటు అయ్యప్ప శరణు ఘోషతో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నివాసం మారు మ్రోగింది.శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నివాసంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ- ధన్ పాల్. మణిమాలా దంపతులు తో పాటు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. పడిపూజ మహోత్సవం వేడుకలు తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భక్తుల కోసం ఎమ్మెల్యే బిక్ష ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ ..అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నిజామాబాద్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడే నాయకుడు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి పడి పూజ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం. సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువల అన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడిచిపోతోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం,ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్ష లో ప్రవేశిస్తారు. ఈ మాల ధారణ అంటే కేవలం ఆచారం కాదు ఇది మనస్సును శుద్ధి చేసే సాధన, శరీరాన్ని నియంత్రించే నియమం, ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గము ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలు.ఒకరి మీద ఒకరు గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధం? ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు అయ్యప్ప స్వామి ఆశీస్సులతోసమాజం లో ఐక్యత, కుటుంబాల్లో ఆనందం, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుల చారి ,మల్లారం ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ , గుండయ్య స్వామి,బీజేపీ నాయకులు, ప్రముఖులు, జిల్లా అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నిక



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ అధ్యక్షతన ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగింది.ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించడం జరిగింది. కమిటీ మార్పు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మేరకు మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు అసోసియేషన్ అధ్యక్షులుగా గుండాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ హైమాద్, కోశాధికారిగా కిషోర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా సదానంద్, కొక్కు రవికుమార్, జాయింట్ సెక్రెటరీగా కొట్టూరి ప్రమోద్ ,గౌరవ అధ్యక్షులుగా కొట్టురు శ్రీనివాస్, సలహాదారులుగా మల్లెపూల నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడాది కాలం పాటు కొనసాగుతుందని కమిటీ నిర్ణయం తీసుకుంది. అనంతరం నూతన కమిటీని అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూలదండలతో సన్మానం చేసి అభినందించారు. ఈ సమావేశంలో బ్యాగరి శ్రీనివాస్, తంగేళ్ల ప్రకాష్, రో%శీ%డ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపూల నవీన్ లు పాల్గొన్నారు.

# బిజెపి నేతలు ఏ మొహం పెట్టుకుని మహా ధర్నా చేస్తున్నారు

## -పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కుకేంద్ర మంత్రి, బీజేపీమాజీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికిలేదని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లాకేంద్రంలో ఆదివారం పీసీసీ చీఫ్ మీడియాతో మాట్లాడుతూ బిజెపి పార్టీ హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నా పై సంచలనవ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రిగాఉండి కూడా రాష్ట్రానికి ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టిన అసమర్థత కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అని ఆరోపణలు చేశారు. ఏ మొహంపెట్టుకొని బిజెపి పార్టీ నేతలు ఇందిరాపార్కువద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నార ని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం విషయంలో ప్రజలతో శభాష్ పెట్టించుకుంటుందని ఇది చూసిఓర్వలేక బిజెపి నేతలు మహా ధర్నా పేరిట ప్రజలను ముఖ్యంగా తెలంగాణ ప్రజలను మోసం చేసేకుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికఫలితాలు అని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం బీజేపీ పార్టీడిపాజిట్ దక్కించుకోలేని కిషన్ రెడ్డి ఆలోచించాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ గర్వంగాజరుపుకుంటున్నాం అని అన్నారు. ప్రజల మెప్పు పొంది ప్రజల ముందు గర్వం గానిల్చున్నామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల 8 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చారన్నారు.ఒకవైపు వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వచ్చే మూడేళ్లలో




ఇచ్చినహామీలు అన్ని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పీసీసీ చీఫ్తో పాటు జిల్లా అధ్యక్షులునగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

## -ఎస్ఐ సాయి కృష్ణ.



అక్షర విజేత:చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోనీ పోలీసు స్టేషన్ లో ఆదివారం సాయంత్రం ఎస్ఐ సాయి కృష్ణ పత్రిక విలేఖరులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సాయి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బులు మద్యం వంటి ప్రలోభాలతో ఎవరు ఓటర్లను ప్రభావితం గురిచేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలన్నారు,పోటీ చేసే అభ్యర్థులు తప్పుడు ప్రచారాలు చేస్తూ పౌరులకు ఇబ్బందులు కలిగించినా చట్ట ప్రకారం నేరమే అన్నారు.ఎన్నికల ప్రచారంలో ప్రచార వాహనాలకు ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పటివరకు తనిఖీల్లో దాదాపు 50 కేసులు నమోదు చేశామన్నారు.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు మండల ప్రజలు సహకరించాలన్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం 12వ తారీకున సాయంత్రం 5 గంటల వరకు ప్రచారాలు ముగించాలన్నారు.

# పిలిస్తే పలికేలా గ్రామస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

## -మర్కుక్ గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అంటున్న

## -ములుగు లలిత రాజు



అక్షర విజేత గజ్వేల్:
గ్రామ అభివృద్ధి యే లక్ష్యంగా ముందుకు సాగుతూ అందరితో కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని మర్కూక్ మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి లలితా రాజు అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని, ప్రజాసేవ లో మీతో నా ప్రయాణం మరింత వెలుగులు నింపాలని ఆశిస్తున్నాను అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి యే లక్ష్యంగా గ్రామానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామస్తులకు ఎల్లవేళలా పిలిస్తే పలికేలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.మీలో ఒక్కడిగా ఉండి బాధ్యతగా పనిచేసి పెడతానని గ్రామ ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజల కష్టసుఖాలలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# యాచారం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్.

-పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తే వేటు తప్పదు.
-యాచారం మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన కారణంగా యాచారం మండలం మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థికి మద్దతు తెలపడంతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు యాచారం మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తే వేటు తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# రాయపోల్ గ్రామం 3వ వార్డు మెంబర్గా అర్చన శ్రీకాంత్ ఏకగ్రీవం.

శ్రీకాంత్ ని అభినదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రాయపోల్ గ్రామపంచాయతీ 3వ వార్డు సభ్యులుగా అర్చన శ్రీకాంత్ ఏకగ్రీవం అయ్యారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామ పంచాయతీ 3వ వార్డు మెంబర్ గా విద్యార్థి నాయకులు అచ్చన శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) శ్రీకాంత్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ఇబ్రాహీంపట్నం అధ్యక్షులు నిట్టు జగదీశ్, బిఆర్ఎస్వి మడుపు శివసాయి తదితరులు పాల్గొన్నారు

# పంచ పరివర్తన్, కళల మాధ్యమం ద్వారా దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సంస్కార భారతి ఆధ్వర్యంలో ఆనంద్ పరివార్ మేళా ఆదివారం బోర్గాం(పి)లో స్థానిక సాహితి విద్యానికేతన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి సంస్థ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దీంట్లో భాగంగా కార్యక్రమంను ఉద్దేశించి సంస్కార భారతి తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి జేపీ నిరంజన్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న మార్పులు రాబోయే కాలంలో విద్యావిధానంలో వచ్చే నూతన మార్పులు పంచ పరివర్తన్, కళల మాధ్యమం ద్వారా దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పాలని సభను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు పాటలతో అలరించారు. మ్యాజిక్ తో రంగనాథ్ అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు రాజకుమార్ సుబేదార్, ప్రాంత కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ ఎన్.శంకర్, కందకుర్తి ఆనంద్, సాయి రెడ్డి, ప్రచార ప్రముక్ బెజుగం శ్రీకాంత్, మాతృశక్తి కన్వీనర్ మాధురి, వరలక్ష్మి, శ్రీలత, బున్ని మల్లేష్, సభ్యులందరూ పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుంది.

## -బీసీ సంక్షేమ శాఖ, రవాణ శాఖ మంత్రి పొన్న పొన్నం ప్రభాకర్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాలతో పోటీ పడే విదంగా అభివృద్ధి చేస్తున్నమని బీసీ సంక్షేమ శాఖ, రవాణ శాఖ మంత్రి పొన్న పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశిలించారు. ఈ సందర్భం గా డిజిటల్ టెన్నెల్, సెషన్ హాల్ లను పరిశీలించిన మంత్రి, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచన చేసారు. అనంతరం అక్కడే కనువిందు చేస్తున్న ఆర్టీసీలో మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బేన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శనగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి ఆసక్తిగా తిలకించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తేలిపారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రావణ శాఖ అధికారులు పాల్గొన్నారు.






# ఆర్మూర్ అభివృద్ధిపై జీవన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## -కాంగ్రెస్, బీజేపీలు ఆర్మూర్ కు పట్టిన అష్టదరిద్రమని మండిపాటు

## -జిల్లా అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు సవాల్ విసిరిన జీవన్ రెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో స్వర్ణయుగంగా విరాజిల్లిన ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ సర్కార్ దిక్కుమాలిన పాలనలో పురోగతి కోల్పోయి అధోగతిపాలైందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ళ బీ ఆర్ఎస్ పాలనలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తాను ఆర్మూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జీవన్ రెడ్డి ఆదివారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో ఏం చేశారో కాంగ్రెస్ నాయకులు, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి లు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నిర్వాకం వల్ల నియోజక వర్గంలో అభివృద్ధి, ప్రజాసంక్షేమం మాయం కాగా కాంగ్రెస్ అధికార దురంహకారం రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులు, వేధింపులకు పాల్పడుతూ నియోజకవర్గాన్ని అవినీతి మయం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లలోనే ఆర్మూర్ అభివృద్ధి ఆమడ దూరం వెనక్కి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ ది అవినీతి, బీజేపీది దుర్నీతి. ప్రజల బాధలు పట్టని బీజేపీ ఎమ్మెల్యే ఆర్మూర్ కు శాపంగా మారిందు. అభివృద్ధి, సంక్షేమం గిట్టని అధికార కాంగ్రెస్ నేతలు భూతాలుగా మారారు. ఆర్మూర్ అభివృద్ధికి అణాపైస తేలేని దద్దమ్మలు కాంగ్రెస్, బీజేపీల నాయకులు. బీజేపీకి వేసిన ఓటు ఆర్మూర్ ప్రగతికి చేటుగా పరిణమించిందని నియోజక వర్గం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కు ఇచ్చిన అధికారం జనం కళ్ళలో కారం కొట్టింది' అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన ఆర్మూర్ కు స్వర్ణయుగమన్నారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో దాదాపు రూ.3వేల కోట్ల నిధులు సాధించి ఆర్మూర్ నియోజక వర్గాన్ని తీర్చిదిద్దిన చరిత్ర తనదన్నారు. 'ఆర్మూర్ నియోజక వర్గంలో చేపట్టిన ఎత్తిపోతల పథకాలన్నీ తొలి సీఎం కేసీఆర్ ఇచ్చినవే. బీఆర్ఎస్ హయాం లో మంజూరైన పథకాలనూ తామే తెచ్చామని కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన, బీజేపీ తెచ్చిన ఒక్క పథకం పేరు చెప్పగలరా?. పదేళ్లలో నేను సాధించిన వంద పథకాల పేర్లు గుక్కతిప్పుకోకుండా చెప్పగలను. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ఆర్మూర్ నియోజకవర్గానికి ఒక్క విద్యుత్ సబ్సిడీలే రూ.320కోట్లు వచ్చాయి. నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు అందజేశా. 62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం ఇప్పించా .అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరీకరించాం. 12వందల మందికి దళితబంధు స్కీమ్ ద్వారా ద్వారా రూ. 10 లక్షల చొప్పున వచ్చి వారికిష్టమైన యూనిట్లు పెట్టుకొని ఆత్మ గౌరవ పతాకను ఎగురేశారు. అప్పటి కేసీఆర్ సర్కారుకు సకల కులాలూ సమానమే. ఆర్మూర్ లో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేశాం. 50వేల టిప్పర్ల మారం తోలించి సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు వేయించా. సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశా. సిద్ధులగుట్టను దేశంలోనే అద్భుతమైన శివాలయంగా, పర్యాటక స్థలంగా తీర్చి దిద్దా. రూ. 120 కోట్లతో పంచగూడ వంతెన కట్టించి నిజామాబాద్-నిర్మల్ జిల్లాల మధ్య 93 కిలో మీటర్ల దూరం తగ్గించా. నియోజకవర్గమంతా రూ. 500 కోట్లతో రోడ్లు వేయించా. ఒక్క ఆర్మూర్ పట్టణంలోనే వంద కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు నిర్మించా. పట్టణంలో రోడ్డు లేని గల్లీ లేదు. పట్టణంలో డివైడర్లు నిర్మించి పదేళ్ళ పాటు పెంచిన చెట్లను కాంగ్రెస్ ఇంచార్జి పీ. వినయ్ కుమార్ రెడ్డి తన బొమ్మ కనపడాలని ప్రచార యావతో నరికించడం దారుణం అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాగా ఆర్మూర్- నిజామాబాద్, నిజామాబాద్- మాక్లూర్ కు రోడ్లు నిర్మించానాని, ఆర్టీసీ, ఆలూరు, వెల్మల్, నందిపేట్ సహా తొమ్మిదికి పైగా బైపాస్ రోడ్లు వేయించానాని, ఆయన చెప్పారు. ఆర్మూర్ కు వంద పడకల ఆసుపత్రి సాధించా. దీని ఆధునీకరణకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి రూ. 23కోట్లు మంజూరు చేయించానని ఆయన అన్నారు. ఈ దవాఖానలో రోజుకు 450 ఉచిత ప్రసవాలు జరిగి దేశంలోనే రికార్డు నెలకొల్పిందని, ఇప్పటికే 25 వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగి కేసీఆర్ కిట్లు అందించామని జీవన్ రెడ్డి వివరించారు.. ఉచిత ప్రసవాల వల్ల ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున ఖర్చు తప్పిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్మూర్ వంద పడకల ఆస్పత్రి ఆలనా పాలనా లేక అనాథగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం తాను పలువురు బీ ఆర్ఎస్ నేతలతో కలిసి ఈ దవాఖాన సందర్శించి పరిస్థితిని పరిశీలించగా 44 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారని, 120మంది నర్సులకు గాను కేవలం ముగ్గురు నర్సులు మాత్రమే ఉన్నారని, నెల మొత్తంలో 22 డెలివరీలు కూడా







జరగలేదని, కేసీఆర్ కిట్లు నిలుపుదల చేశారని, ఆసుపత్రిలో అవసరమైన మందులు కూడా లేవని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి లోని డయాలసిస్ సెంటర్ కూడా సరిగ్గా పని చేయక కిడ్నీ సంబంధిత రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. కాగా నియోజకవర్గం వ్యాప్తంగా అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు చేయించా. మరో అయిదు వేల మందికి ఎల్ వోసీ చెక్కులు ఇప్పించి వారి ప్రాణాలు కాపాడా. నా దగ్గరకు వచ్చి అడిగిన వెంటనే ప్రయివేటు ఆసుపత్రులలో డిస్కౌంట్ ఇప్పించా అని ఆయన గుర్తు చేశారు. ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ గా మార్పించా. కొత్తగా డొంకేశ్వర్, ఆలూరులను మండలాలను సాధించా. గొల్ల, కురుమ సోదరులకు గొర్రెల యూనిట్లు మంజూరు చేయించా. ఏ కారణం చేతనైన రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు రైతుబీమా వచ్చింది. 450 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొత్తం నియోజకవర్గంలోని 81 గ్రామాలకు, 36 వార్డులకు ఇంటింటికీ మిషన్ భగీరథ మంచి నీళ్లు సరఫరా చేసినం. ఒకప్పుడు కేవలం మంచినీళ్ల కోసం రాజారామ్ నగర్ లో హత్య జరిగినటువంటి దారుణ పరిస్థితులు ఇప్పుడు లేవు. గురుకుల పాఠశాలల్లో ఏడాదికి ఒక్కొక్క విద్యార్థికి ఒక లక్షా 25వేల రూపాయల చొప్పున ఖర్చు చేస్తూ ఇంగ్లీషు మీడియంలో విద్య నేర్పిస్తున్నాం. రూ. 120కోట్లతో పత్తేపూర్-చేపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సాధించా. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ద్వారా ఒక లక్షా 116 రూపాయల చొప్పున ఇస్తూ 15వేల నుంచి 20వేల మంది పేదింటి ఆడ పిల్లల పెండ్లిండ్లు జరిపించాం. కానీ ఈ పథకం కింద నగదుతో పాటు తులం బంగారం చొప్పున ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటతప్పి వధువులను మోసం చేసిందని జీవన్ రెడ్డి వెల్లడించారు. గుండ్ల చెరువు ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేశా. నాయీ బ్రాహ్మణ, రజక సోదరులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. పదేళ్లలో నేను తెచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి చెబితే రామాయణమంత. వింటే మహాభారతమంత' అని ఆయన పేర్కొన్నారు. రెండేళ్లలోనే ఆర్మూర్ ను అంధకారమయం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజల బాధలు పట్టని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గానికి శాపమని, కనీసం ప్రభుత్వ చెప్రాసి కూడా కాని అధికార కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం గిట్టని దరిద్రమని ఆయన దుయ్యబట్టారు. ఆర్మూర్ అభివృద్ధికి అణాపైస తేలేని దద్దమ్మ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ళ కేసీఆర్ ప్రభుత్వంలో సాదించిన ఆర్మూర్ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని, అలాగే కాంగ్రెస్, బీజేపీ లు ఏ ఒక్క పథకాన్ని సాధించారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఆర్మూర్ కు పట్టిన అష్టదరిద్రమని ఆ రెండు పార్టీల నాయకులు ఒప్పుకొని ప్రజల ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ రెండు పార్టీల అవినీతి, అక్రమాలకు, తప్పుడు పనులకు తన నివాసంలో ఏర్పాటు చేసిన జనతా గ్యారేజ్ లో రిపేర్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ ను మూడో సారి ముఖ్యమంత్రిని చేసేంతవరకూ ప్రజల మధ్యే ఉంటానని ఆయన శపథం చేశారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరెంధర్, సీనియర్ నాయకులు పోల సుధాకర్, రాజేశ్వర్ రెడ్డి,మీర శ్రావణ్, పృథ్వి, గణేష్, అజీమ్,అభిలాష్,లతీఫ్, రహమత్,సత్తర్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో సప్తశక్తి సంగం మాతృ శక్తి సమ్మేళనం

## -స్త్రీ లు అభివృద్ధి చెందితేనె దేశం అభివృద్ధి చెందుతుంది

అక్షర విజేత:హుస్నాబాద్

హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో సప్తశక్తి సంగం మాతృశక్తి సమ్మేళనం పాఠశాల హెచ్ఎం పోలారం శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, 85 మంది మాతలు పాల్గొన్నారు. రామాయణ ,భగవద్గీత అంశాలపై క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా పాల్గొన్న మహిళా సంఘ సేవకులు రాణి ప్రియాంక, రేణుక లు మాట్లాడుతూ కుటుంబము రక్షణ, స్త్రీ కర్తవ్యం బాధ్యత విలువల అంశాలను వివరిస్తూ సమాజంలో స్త్రీ యొక్క పాత్ర అభివృద్ధి చెందితే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాఠశాల హెచ్ఎం శ్రీలత మాట్లాడుతూ సప్తశక్తి సంఘం ద్వారా నేర్చుకున్న విషయాన్ని మున్ముందు తరాలకు అందించాలని కోరారు. అలాగే శిశు మందిర్ లో సాంస్కృతి సాంప్రదాయాల కు కొలువైన సరస్వతీ మాతకొలువైన సరస్వతి అమ్మవారి ముందు సప్తశక్తి కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా స్ఫూర్తి వంతులైన నారీమణులను గుర్తు చేసుకుంటూ,పాల్గొన్న మహిళలకు బొట్టు పెట్టి చివరగా భోజనంతో తాంబూల ఫలాదులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ప్రబంధకారిని అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్, ఉపాధ్యక్షులు నాగిల్ల కృష్ణమూర్తి, కార్యదర్శి బబ్బుల రవీందర్, సహాయ కారదర్శి పోల్సాని బాబురావు, కోశాధికారి బొమ్మగాని సతీష్, సభ్యులు మాడిశెట్టి హేమలత, మహిళలు పాల్గొన్నారు.





# అర్ధరాతి పోలీసు వాహనాన్ని డికొట్టిన లారీ






అక్షర విజేత:హుస్నాబాద్

హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పెను ప్రమాదం తప్పింది. అర్ధరాత్రి వేళ హనుమకొండ నుండి హుస్నాబాద్ వైపు వస్తున్న చేపల లోడ్ లారీ జిల్లెల్లగడ్డ చెక్ పోస్ట్ వద్ద ఆగి ఉన్న పోలీస్ ఇన్నోవా కార్ ను ఢీ కొట్టి బోల్తాపడింది. లారీ ఢీకొనడంతో పోలీస్ జీబ్ సుమారు 200 మీటర్ల మేర పంట పొలాల్లోకి దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో పోలీస్ వాహనం లో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. లారీ డ్రైవర్, క్లీనర్ కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు.

# ఝరసంఘం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

## -డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

ఝరాసంగం

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఝరసంఘం మండలం మచ్నూర్, పోట్ పల్లి , ఎల్గోయి గ్రామాలలో పర్యటించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు ముఖ్య నాయకులకు ,కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు....వారితో పాటుగా మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,యువ నాయకులు మిథున్ రాజ్,తదితరులు ఉన్నారు .....

# నేత్రపర్వంగా...ఆదితంపతుల కళ్యాణం

- భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ జప యజ్ఞం
- శివ నామస్మరణతో దత్తగిరి
- ముగిసిన దత్త జయంతి ఉత్సవాలు









జహీరాబాద్ /ఝరాసంగం:

జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం శనివారం రాత్రి దత్త జయంతి ముగింపు సందర్భంగా ఆది దంపతులైన శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ పరిసరాలు ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో మారుమోగింది. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆది దంపతుల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్తా, ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, పార్వతి పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. వైదిక పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి. జహీరాబాద్, బీదర్, ఝరాసంగ. రాయికోడ్, మొగుడంపల్లి, నారాయణఖేడ్, భక్తులు కళ్యాణానికి హాజరయ్యారు. శనివారం అర్ధరాత్రి వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. గత వారం రోజుల నుంచి కొనసాగుతున్న ఉత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో ముగిశాయి.

# శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

జహీరాబాద్ శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లా లో ఆదివారం మార్గశిర మాసంలో ఆరుద్ర నక్షత్రము నకు మహాశివరాత్రి కి ఎంత ప్రసస్థో మార్గశిర మాసంలోని ఆరుద్ర నక్షత్రము నకు అంతటి గొప్ప విశేషం కలదు ఉదయం స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించబడింది కార్యక్రమం లో కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకులు మరియు సంగారెడ్డి జిల్లా అర్చకులు వికారాబాద్ తాండూరు అర్చకులు వికారాబాద్ సాంబశివ శర్మ మహాంతయ్య స్వామి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు నర్సింలు మధుశేఖర్ జంగమ సమాజం అధ్యక్షులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించారు వీరశైవ జంగమ అర్చకులు భక్తులకు పాల్గొన్నారు

# అధికార పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## -: గ్రామ అభివృద్దె తమ ఏకైక ధ్యేయం- సర్పంచ్ అభ్యర్థి బోయిని మానెమ్మ

పుల్కల్ (ప్రతినిధి)
ఈనెల 14న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుల్కల్ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బోయిని మానెమ్మ బరిలో నిలిచారు అభ్యర్థికి ఉంగరం గుర్తు వచ్చింది అనంతరం ఆమె మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు అంతేకాకుండా గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి కొన్ని వార్డులలో మురికి కాలువలు సిసి రోడ్లు కనీస వసతులు లేక తమ గ్రామ.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పా డుతున్నారని .అని వారు అన్నారు .తాము ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే .కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరిగే విధంగా తాము పని చేస్తామన్నారు ప్రజలకు 24 గంటల పాటు స్థానికంగా అందుబాటులో ఉంటూ. ప్రజల సమస్యల



ను వెనువెంటనే పరిష్కరించడమే తమ ధ్యేయమని ఆమె అన్నారు కావున గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు గ్రామ ప్రజలను కోరారు అంతేకాకుండా తమ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో మాట్లాడి గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయించుకొని అన్ని విధాలుగా తమ గ్రామాన్ని అభివృద్ధి చేసి తీరుతామన్నారు కావున తమను గ్రామ ప్రజలు ఆశీర్వదించి తమ ఉంగరం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్. మన్నే విట్టల్ చాకలి భాస్కర్ ఉదయ్ కుమార్ మొహమ్మద్ సాజిద్ మహమ్మద్ ఫయాజ్ అన్నివార్డుల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అండదండలతో అభివృద్ధి చేస్తాం ఆదరించండి

**-మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి**

అందోల్
నేరడిగుంట గ్రామాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ దత్తతకు తీసుకొని అభివృద్ధి చేస్తున్నాడని ఇంకా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులు నేరడిగుంట గ్రామం పైనే ఉన్నాయని మార్కెట్ కమిటీ చేర్మన్ పెన్ గన్ న్యూస్ ముఖాముఖి తో మాట్లాడారు.రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇండ్లు,నేరడిగుంట నుండి ఎర్రరాం కి మరియు నేరడిగుంట నుండి మక్త గూడెం కు రోడ్డు వేయడం మంత్రి మంజూరు చేశారని అది పూర్తి చేయడం నా బాధ్యత అని గ్రంధాలయం మంజూరు అయ్యింది అద్దె భవనం తీసుకొని అది కూడా పూర్తి చేసి గ్రామంలో ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తాం దయచేసి బూటకపు మాటలు మానుకుని కాంగ్రెస్ పార్టీ మంత్రి బలపరచిన అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు) ఫుట్ బాల్ గుర్తు మీద వేసి నా నమ్మకం మీద గెలిపించండి.ఇప్పటి వరకు నా మీద నమ్మకంతో గెలిపించారు ఇప్పుడు గెలిపించి ఆదరించాలని కోరారు.పట్లోళ్ల కుటుంబం మంచి కుటుంబం అని రాజు కూడా చాలా మంచి వ్యక్తి అని గతంలో మైలుగుండ్ల వీరమల్లప్ప కూడా చాలా బాగా అభివృద్ధి చేశాడని,అతని బాటలోనే రాజు కూడా వెళ్లి అభివృద్ధి చేస్తారని అందయచేసి తప్పుడు ప్రచారాలు నమ్మకుండా తెలివిగా ప్రజల ఒక్క రూపాయి కూడా తినని మనిషి రాజు అని అతని గుర్తు చివరగా ఫుట్



బాల్ గుర్తు ఉంటుందని వేసి గెలిపించాలని పెన్ గన్ ముఖాముఖి లో కోరారు.చేర్మన్ వెంట సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు),మాజీ సర్పంచ్ మైలుగుండ్ల చందులత వీరమల్లప్ప, దోడ్డోళ్ల కిష్టయ్య,గున్నాల నాగప్ప,పెద్దలు సిద్దారెడ్డి,బేగరి కిష్టయ్య,దోడ్డోళ్ల సాయిలు,మానయ్య,నర్సమ్మ పాండరీ,వార్డు మెంబర్స్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# హరినామ జపంతోనే ఆత్మసాక్షాత్కారం

జహీరాబాద్, డిసెంబర్ 7)
కలియుగంలో ఆత్మసాక్షాత్కారం కోసం హరినామ జపం చేయడం మినహా మరో మార్గం లేదని సంగారెడ్డి జిల్లా హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి శ్రీ గోకులేష్ ప్రభుజీ వ్యాఖ్యానించారు.జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో మహీంద్రా కాలనీలోని గోదా సమేత శ్రీ వెంకటేశ్వర మందిరంలో ఆదివారం నాడు 184 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. శ్రీకృష్ణ రస భక్తి గీతాలతో భక్తులు నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో పాల్గొని గోకులేష్ ప్రభుజీ భక్తులనుద్దేశించి ప్రవచించారు. మానవ హృదయంలో నిద్రావస్థలో ఉన్న భగవత్ ప్రేమను జాగృతం చేయడమే కాకుండా జన్మ మృత్యు జరా వ్యాధుల నుండి విముక్తి కల్పించే మహమంత్రమే హరేకృష్ణ మంత్రమని సెలవిచ్చారు. భగవంతుడి నామాన్ని జపం చేయడం అంటే భగవంతునితో ప్రత్యక్ష సంబంధం కలిగి



ఉండడమేనని సూచించారు. మనిషి తన నిత్య జీవితంలో తెలిసి, తెలియక చేసిన పాపాలను ప్రక్షాళన చేసి పరమ పునీతులుగా తీర్చి దిద్దే శక్తి హరి నామానికి ఉందన్నారు. ప్రస్తుత కాలంలో యజ్ఞ యాగాదులు నిర్వహించడం సాధ్యం కాదని, అయితే అత్యంత సులభంగా ఉండేందుకు చైతన్య మహాప్రభు హరే కృష్ణ మహమంత్రాన్ని జన బాహుళ్యం లోకి



తీసుకొని రావడం జరిగిందని వెల్లడించారు. మనిషి జీవిత ప్రాముఖ్యత, దుఃఖాలనుండి విముక్తి, హరినామ సంకీర్తన ఇత్యాది అంశాలపై ప్రభుజీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. మానవుడికి, మృగాలకు ఉన్న వ్యత్యాసాలను సోదాహరణంగా వివరించారు. అనంతరం భక్తులకోసం జ్ఞానరెడ్డి ప్రసాద వితరణ చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జోరు





నారాయణ ఖేడ్
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రారంభంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో శంకరంపేట్ మండలంలో వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వారి ప్యానల్ (వార్డు సభ్యుల)కు మీ యొక్క అమూల్యమైన ఓట్ల వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి టెంకట్టి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోణం సువర్ణ అంజయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. గోపని వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గోపని రాణెమ్మ సాయిలు గారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని.మల్కాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన భూత్కూరి సునీత గారి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. గొట్టిముక్కుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బోండ్ల దత్తు కు ఉంగరం గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని.
బద్దారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దుబ్బ సాయిలు గారి కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని.
గ్రామ ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక పని చేయలేదు అని ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ముక్టపూర్ లో రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళులు

నాగల్ గిద్ద
నాగల్ గిద్ధ మండల పరిధిలోని ముక్టపూర్ గ్రామంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించినారు.సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం ముక్తాపూర్ గ్రామంలో అంబేద్కర్ అసోసియేషన్ యూత్ పెద్దలు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యువకులు భారత రాజ్యాంగ రూపకర్త నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పులమాలతో ఘన నివాళులు అర్పించించారు.భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు నవభారత నిర్మణనికి బాటలు దర్శనికుడు ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగా నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగనిపోరాటం చేసిన భరత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ పెద్దలు సాయిలు, పండరి, అశోక్,మాజీ సర్పంచ్ జగదీశ్, ఖేడ్ సబ్ టివిసియూ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, నాగేష్,మోహన్, సచిన్,చింటూ,నవీన్ నాగల్ గిద్ద మండలం అధ్యక్షులు సల్మాన్ మరియు విద్యార్థులు తదితరులు పాలొగొన్నారు.



# ఎగిరేది గులాబీ జెండానే

## - తాజా మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్

జోగిపేట
ఆందోల్ మండలం నేరేడు గుంట గ్రామంలో బి ఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఒగ్గు సాయికిరణ్ యాదవ్ ని అత్యధిక మెజాటి తో గెలిపిస్తామని ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామ ఓటర్లందరూ మార్పు కోరుకుంటున్నారని అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ ని గెలిపించాలని.. ప్రతి వార్డు సభ్యులని అత్యధిక మెజార్టీ గెలిపించుకో వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్తి వీరేశం గుప్తా గొల్ల.గ్రామ అధ్యక్షుడు మిద్దెల శ్రీధర్ రెడ్డి సతీష్. కుమార్ మాజీ ఎంపిటిసి సంగమేశ్వర్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు పరిపూర్ణం గ్రామ బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు








# జగన్మోహన్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి జన నీరాజనాలు

అందోల్
నేరడిగుంట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అధికార పార్టీ అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు) కు మద్దత్తుగా ఇంటింటికి వెళ్లి చివరి గుర్తు ఫుట్ బాల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని అలాగే వార్డు నంబర్స్ ని గెలిపించాలని ఆందోల్ మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు.మద్దతు గా తిరిగారు ఈసందర్భంగా ఇంటింటికి తిరుగున్న దశలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు జన నీరాజనాలు పలికారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలు కొన్నింటిని చేర్మన్ దృష్టికి తీసుకురాగా పది రోజుల తరువాత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మంత్రి ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు) ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చేర్మన్ వెంట సర్పంచ్ అభ్యర్తి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు),మాజీ సర్పంచ్ లు మైలుగుండ్ల చందులత వీరమల్లప్ప,దోడ్డోళ్ల కిష్టయ్య,మాజీ ఉప సర్పంచ్,గున్నాల నాగప్ప,పెద్దలు బేగరి కిష్టయ్య,సాయిలు,వార్డు మెంబర్స్ మరియు యువకులు ఆడపడుచులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న జి ఎం అర్

నారాయణ ఖేడ్
కల్హేర్ మండలం మాసన్ పల్లి శివారులో గల మల్లన్న గుట్ట జాతర లో పాల్గొని శ్రీ. మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసదాలను స్వీకరించినజి ఎం అర్ ఫౌండేషన్ చైర్మన్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం వాటిని సన్మానించిన యువత. వారితోపాటుగా శంకరంపేట్ - అ మాజీ వైస్ ఎంపీపీ రమేష్ గుప్తా, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,జి ఎం అర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, యువ నాయకులు దామోదర్,హన్మండ్లు తదితరులు ఉన్నారు.





# ఇందిరా పార్క్ వద్ద బిజెపి మహాధర్నా

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పీచ్





హైదరాబాద్, డిసెంబర్ 7 :తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిజెపి పోరాటం కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ భూములను వేలం వేసే పాలసీతో ముందుకు సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లఘుచర్ల వంటి ప్రాంతాల్లో ఫార్మాసిటీ పేరిట రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించింది. రైతులు తిరుగుబాటు చేయడంతో ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఘోరం- ఇండస్ట్రియల్ భూములను భారీ స్థాయిలో ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రైవేట్ భూములను రియల్ ఎస్టేట్ లాబీలకు దారాదత్తం చేస్తోంది.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించింది. కానీ ఒక్క గ్యారంటీడ ఒక్క హామీ కూడా అమలు కాలేదు. అందుకే తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు అమలు చేయడంలేదని..? విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు చెల్లించడంలేదు?ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు చెల్లించడం లేదు? ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు?రిటైర్డ్ ఉద్యోగులు తమ హక్కుగా పొందాల్సిన ప్రయోజనాలను ఎందుకు ఇవ్వడం లేదు? యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు? నిరుద్యోగ భృతి ఏమైంది? రైతులకు రైతు భరోసా కింద రూ.15,000 ఎందుకు ఇవ్వడం లేదు?మహిళలకు రూ. 2500 ఆర్థిక భరోసా ఏది? ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంధిస్తున్న ప్రజల ప్రశ్నలు, ఇవే బిజెపి ప్రశ్నలు. ఒక వైపు రాష్ట్రాన్ని ల్యాండ్ మాఫియాలకు అప్పగించారు. గత బీఆర్ఎస్ పాలనలో "సీఎం అండ్ సన్" మోడల్ ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ పాలన "సీఎం అండ్ బ్రదర్స్" మోడల్‌గా మారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇలా చూస్తున్నారు- కమీషన్ల ప్రభుత్వండ కాంట్రాక్టర్ల ప్రభుత్వం. కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు ఒరిగింది శూన్యం. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రైజింగ్ ఎలా అవుతుంది? ఇది తెలంగాణ రైజింగ్ కాదుడ తెలంగాణ సింకింగ్. కాంగ్రెస్ కేవలం మత రాజకీయాలు మాత్రమే చేస్తోంది. హిందువుల దేవీదేవతలను పదే పదే అవమానిస్తోంది. కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోంది. హిందువులకు మూడు కోట్ల దేవుళ్లు ఉన్నారని ఎగతాళి చేసే కాంగ్రెస్ నాయకులకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు- ఈ ముగ్గురే దేవుళ్లు! జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ అంటే ముస్లింలుడ ముస్లింలంటే కాంగ్రెస్" అని స్పష్టంగా చెప్పారు. అదే హిందువులపై కాంగ్రెస్ తీరును బయటపెట్టింది. అందుకే హిందువులను, దేవతలను రేవంత్-ఉద్దీన్ అవమానపరుస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచింది కాంగ్రెస్ కాదుడ మజ్లిస్ పార్టీ. రాష్ట్రంలో దేవాలయాల భూములను అక్రమంగా ఆక్రమిస్తుంటే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోంది. మరోవైపు గోసేవకులు, గోరక్షకులపై తుపాకీ కాల్పులు జరిగినా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. ఇది అత్యంత దారుణం. రాష్ట్రంలో ఎడ్యుకేషన్, లా, హోం ఈ కీలక శాఖలన్నీ సీఎం రేవంత్ దగ్గరే ఉన్నాయి. కాని తెలంగాణలో ఎడ్యుకేషన్ నిల్డ లా అండ్ ఆర్డర్ నిల్డ శాంతిభద్రతలు పూర్తిగా ఫెయిల్. హైదరాబాద్‌లో బాబ్రీ మసీదు కడతామంటూ మాట్లాడే వ్యక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిపోషిస్తోంది. బాబ్రీ మసీదు ఇక్కడ కడతామని వాగుతున్న వారి ఘోరిని ఇక్కడ కడతామని హెచ్చరిస్తున్నాం. ఇంత దారుణంగా, నిర్లక్ష్యంగా రేవంత్ రెడ్డి పాలన సాగుతోంది. దేశద్రోహులను పోషించే ప్రభుత్వం ఇది. దేశంలో మోదీ ప్రభుత్వం నక్సలిజాన్ని అంతం చేస్తూ నక్సలైట్ ముక్త్ భారత్ వైపు తీసుకుపోతుంటే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ నక్సలైట్లకు ఆశ్రయం ఇస్తోంది, పెంచిపోషిస్తోంది. బిజెపి అధికారంలోకి రాగానే అర్బన్ నక్సలైట్లను పూర్తిగా అంతం చేస్తాం. ఎంతోమంది ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వం నక్సలిజాన్ని నిర్మూలిస్తుంటే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ప్రోత్సహిస్తోంది.. ఇది దురదృష్టకరం. కాంగ్రెస్ పార్టీ "కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసింది?" అని అడుగుతోంది.వారికి చెబుతున్నాం- జాతీయ రహదారుల విస్తరణ, బీబీనగర్ ఎ ఐ ఐ ఎం ఎస్, వందేభారత్ రైళ్లు, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, హైదరాబాద్ ఏరోస్పేస్ రంగం అభివృద్ధి, పేదలకు ఉచిత బియ్యం - ఇవే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం చేసినవే. అనేక పరిశ్రమలను తెలంగాణకు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేయకపోయినా బిజెపిని, మోదీ ప్రభుత్వాన్ని నిందించడం మాత్రమే చేసింది. అందుకే బీఆర్ఎస్ ను ప్రజలు ఇంటికి పంపించారు. ఇప్పుడు కాంగ్రెస్ అదే దారిలో వెళ్తోంది. కాబట్టి రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను కూడా ప్రజలు తిరస్కరిస్తారు. కేవలం రియల్ ఎస్టేట్ లాభాల కోసం హిల్ట్ పాలసీ తీసుకురావడంఅది అవినీతికి తెరదీయడమే. మూసీ బ్యూటిఫికేషన్ మీద మాకు వ్యతిరేకత లేదు. కానీ ఆ ప్రాజెక్టు డి పి ఆర్ ఎక్కడ? ప్రజలకు ఎందుకు చూపడం లేదు? కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ శూన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కక్షపూరితంగా టార్గెట్ చేస్తోంది. తెలంగాణ విద్యార్థులు, మహిళలు, యువతడ కాంగ్రెస్ మోసాలను బయటపెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి చేస్తున్న ఈ మహా ధర్నా మహా ధర్మయుద్ధంగా మారుతుంది.మన హిందూ దేవతలను అవమానించే, యువత భవిష్యత్తును తాకట్టు పెట్టే, మహిళల రక్షణను కాలరాసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో ఇంకా ఎందుకు కొనసాగించాలా అనే ప్రశ్న తెలంగాణ ప్రజల్లో మెదులుతోంది. ప్రస్తుతం గ్రామాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిలబడే సర్పంచ్ అభ్యర్థులను బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎదురుతిరిగితే హౌస్ అరెస్టులు, జైలు తరలింపులుఇవి కాంగ్రెస్ నిరంకుశ పాలన ఉదాహరణలు. తెలంగాణ ప్రజలారా .. ఈ మహా ధర్నాతో పాటు ప్రజా ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలంగా కొనసాగిద్దాం. తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని తీసుకురావాలి. తెలంగాణ ప్రజలు గతంలో బీఆర్ఎస్ నియంతృత్వ పాలన చూశారు.. ఇప్పుడు బీఆర్ఎస్ పూర్తిగా వి ఆర్ ఎస్ లో ఉంది. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తీవ్రమైన ప్రజావ్యతిరేకత వచ్చింది. కాబట్టి తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనను చూసారు. ఇక రాబోయే రోజుల్లో బిజెపికి ఒక్క అవకాశాన్ని ఇవ్వాలని కోరుతున్నా. బిజెపి వర్కింగ్ హార్డ్. ఇది టీమ్ బిజెపి. నాయకులందరి సమష్టి నాయకత్వంతోబిజెపి ముందుకు సాగుతోందిడ బిజెపి అధికారంలోకి వస్తుంది.

# ముంజంపల్లిని మారుస్తానన్న మందపెల్లి శ్రీనివాస్ హామీ



ఎండపల్లి, డిసెంబర్ 7 :ముంజంపల్లి గ్రామంలో ఎన్నికల ఉత్సాహం ఊపందుకుంది. గ్రామ వీధులన్నీ చైతన్యంతో కళకళలాడుతున్న ఈ సమయంలో సర్పంచ్ అభ్యర్థిగా ముందుకొచ్చిన మందపెల్లి శ్రీనివాస్ చేసిన హామీలు, గ్రామం కోసం ఆయన ఉంచుకున్న అభివృద్ధి దృష్టి ప్రస్తుతం గ్రామ చర్చలన్నింటికి కేంద్రబిందువుగా మారింది. సమస్యలు చూసి కాదుడ వాటి మధ్యే పెరిగిన అభ్యర్థిని నేను, ముంజంపల్లిలోనే పెరిగి పెద్దైన శ్రీనివాస్ గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇల్లు, ప్రతి సమస్యకు సాక్షిగా ఉన్నాడని చెబుతారు. గ్రామ అవసరాలు నాకు వేరే ఎవరైనా చెప్పాల్సిన అవసరం లేదు. నేను ఈ నేలలో పెరిగాను. ఇక్కడి ప్రజలు నా కుటుంబమే అని ఆయన చెబుతాడు. గ్రామానికి కొత్త రూపు ఇచ్చే హామీలు సర్వాంగీణ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న శ్రీనివాస్ కొన్ని ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించారు.బోటి గడ్డ వరకు కొత్త రహదారి నిర్మాణం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి గ్రామ అభివృద్ధికి కీలకమని ఆయన చెప్పారు. వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ. 2,01,116 విరాళం గెలిచిన ఒక వారం లోపే అందజేస్తానని హామీ. పోచమ్మ గుడి అభివృద్ధి పనులు పూర్వం నుంచి విస్మరించబడిన చిన్న దేవాలయాలన్నీ పునరుద్ధరిస్తానని తెలిపారు. సర్వజన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. గ్రామంలో ఆనందం వచ్చినా, దు'ఖం వచ్చినాడ ప్రజలతోపాటు ఉంటానని ఆయన హామీ ఇస్తున్నారు. పథకాలు మనుషుల దగ్గరకు చేరాలిడ మనుషులు కాదు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామ స్థాయిలో పారదర్శక వ్యవస్థ తీసుకొస్తానని శ్రీనివాస్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న వారు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ప్రయోజనాలు వారి తలుపు దగ్గరకి వచ్చేలా చేస్తాను" అని అన్నారు. ప్రజల దగ్గరే నిలిచే నాయకుడిగా పార్టీ, రాజకీయాలు తనకు రెండో ప్రాధాన్యం మాత్రమే అని, ప్రజల సమస్యల దగ్గర నిలిచే వ్యక్తిగా ఉండటమే నా అసలు లక్ష్యం అని శ్రీనివాస్ అంటున్నారు. ప్రజలే నిర్ణయండ అభివృద్ధే నా వాగ్దానం, ముంజంపల్లి గ్రామం అభివృద్ధి పట్ల తన కట్టుబాటును మరోసారి చెప్పి, మీ ఆశీర్వాదం తోడైతే సర్పంచ్‌గా మాత్రమే కాదుడ మీ బిడ్డ, మీ అన్న, మీ సేవకుడిగా పని చేస్తాను. అని గ్రామ ప్రజలను ఆయన కోరారు. గ్రామంలో ప్రతి వర్గానికీ అందుబాటులో ఉండే నాయకుడిని కోరుకుంటున్న ఈ సమయంలో మందపెల్లి శ్రీనివాస్ భారీ ఆధరణను సాధిస్తున్నాడు. ముంజంపల్లి అభివృద్ధి దిశగా కొత్త అధ్యాయం మొదలవుతుందా? ప్రజల తీర్పే చెప్పాలి.

# ఆర్థిక సహాయం అందజేత



మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 7 :శ్రీరాంపూర్ ప్రాంతం కొత్త రోడ్డు లోని గణేష్ నగర్ కు చెందిన కాల్వ రాజన్న గత కొన్ని రోజుల క్రితం అకస్మాత్తుగా గుండెపోటు తో మృతి చెందారు. ఆదివారం ఆయన మిత్రులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మిత్రులందరు కలిసి జమచేసి ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన రూ.1,41,000 బాండ్ ను ఆయన భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లవేళల కుటుంబానికి భరోసాగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ మిత్ర బృందం, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపెడతా

### -బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గంగి మంజుల

**టేక్మాల్, డిసెంబర్ 7** :మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గంగి మంజుల (రాజేందర్) ప్రచారంలో దూసుకెళ్తున్నారు గంగి మంజుల మాట్లాడుతూ ఈసారి సర్పంచ్ కి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు ఎప్పుడు గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పండగలు వచ్చిన ముందు ఉంటున్నాను సర్పంచ్ గా అవకాశం ఇచ్చి గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే ఇంకా ఎన్నో పనులు చేపడతానని తెలిపారు గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర ప్రతి సంవత్సరం జరుగుతుంది కాబట్టి బస్టాండ్ దగ్గర మల్లికార్జున స్వామి కమాన్ కట్టిస్తానని అన్నారు అలాగే గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలు నీటి సమస్య ఇలాంటివి ఎన్ని సమస్యలున్న ముందుండి చేయిస్తానని చెప్పడం జరిగింది గ్రామ పెద్దలు యువకులు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించగలరని తెలిపారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సంగారెడ్డిజిల్లా స్విమ్మర్స్


సంగారెడ్డి, డిసెంబర్ 7 :తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ ఉమేష్ ఆదేశాల మేరకు అదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్తాయి స్విమ్మింగ్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు సంబందిత అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఎంపికైనవారు డిసెంబర్ 8,9 తేదీలలో అదిలాబాద్ లో జరిగే 10వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని సంగారెడ్డి జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్,స్విమ్మింగ్ కోచ్, పిడి శేషు కుమార్ తెలిపారు.



# గ్రామ అభివృద్ధికి సేవ చేసే అవకాశం కల్పించండి

### -గ్రామ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తా -అభ్యర్థి కుమ్మరి కుంట్ల స్వామి

యాదాద్రి ప్రతినిధి, డిసెంబర్ 07 : యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కుమ్మరి కుంట్ల స్వామి తన అభ్యర్థనను అధికారికంగా ప్రకటిస్తూ గ్రామ ప్రజలతో మాట్లాడారు. గ్రామాభివృద్ధి పట్ల తన సంకల్పాన్ని వివరించిన ఆయన, ఈ గ్రామం నాకు ఇచ్చిన మన్ననలకు, ప్రేమకు ప్రతిఫలం ఇవ్వాలన్నది నా హృదయపూర్వక కోరిక అని, రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. స్వామి మాట్లాడుతూ, ఎవరికైనా ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటాను. ఊరి ఆస్తి, సంపద, మనుగడకు హాని కలగకుండా కాపాడటం నా మొదటి బాధ్యత. గ్రామంలో ఏ ఒక్కరూ న్యాయం కోసం తిరగాల్సిన అవసరం లేకుండ చూడటం నా లక్ష్యం అని వెల్లడించారు. గ్రామ యువత గురించి మాట్లాడిన ఆయన, యువతను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపే దిశగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మన యువతలో ఉన్న శక్తి, పట్టుదల, కృషి సామర్థ్యం మన గ్రామానికి భవిష్యత్తు. వారు భావితరాలకు ఆదర్శప్రాయులుగా నిలవాలి. సమాజానికి దోహదపడే దిశగా ప్రతిజ్ఞతో ముందుకు రావాలని చెప్పారు. అంతేకాక, గ్రామ ప్రజలందరికీ సేవ చేయడానికి తన సిద్ధతను వ్యక్తం స్వామి చేసారు. గ్రామ అభివృద్ధి కోసం నేను చేసే ప్రతి అడుగులో మీరందరూ నాలో విశ్వాసం ఉంచి ఆశీర్వదించాలి. ప్రజలతో కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. అభ్యర్థిగా స్వామి పోటీపై గ్రామ ప్రజలు సానుకూల స్పందన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న కట్టుబాటు, అందరికీ అందుబాటులో ఉండే స్వభావం, సమస్యలు పరిష్కరించడంలో చురుకుదనం వంటి అంశాలు ఆయన అభ్యర్థనకు బలాన్నిస్తున్నాయని



గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. మన ఊరిని కొత్త దిశగా, కొత్త ఆశలతో ముందుకు తీసుకెళ్లే నాయకుడిగా స్వామి అడుగులు వేస్తున్నాడు, అని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. అనంతారం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కుమ్మరి కుంట్ల స్వామి పోటీ గ్రామ అభివృద్ధికి కొత్త ఆశలు, కొత్త అవకాశాలను తెస్తుందనే నమ్మకం గ్రామ ప్రజల్లో కనిపిస్తోంది



# శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వాడకట్టు అధ్యక్షునిగా శివకుమార్

మెట్ పల్లి ప్రతినిధి, డిసెంబర్ 7 ):శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వాడకట్టు సంఘ అధ్యక్షునిగా చిలమంతుల శివకుమార్ ని ఆదివారం ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘ సభ్యుల నిర్ణయం ప్రకారం సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం శివకుమార్ వాడకట్టు కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా గుండ శివకుమార్, కోశాధికారిగా తాటిపాముల రాజేష్ నియమించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు బండారి సదాశివకుమార్, తాటిపాముల నాగలక్ష్మిపతి, చిట్టిమెల్లి శ్రీనివాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి..

### -ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు
### - సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
### - అతిథులు,పలు సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక వసతులు
### - గంటకుపైగా ప్రాంగణాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీజీ ఐసీసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ,ఇతర అధికారులు



హైదరాబాద్, డిసెంబర్ 7 :తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు కేరాఫ్ గా మార్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఈ సమ్మిట్ లోతెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన వివిధ సంస్థల ప్రతినిధులను సమ్మిట్ కు ఆహ్వానించింది తెలంగాణ ప్రభుత్వం.దేశంలోనే మొట్టమొదటి సారి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్లోబల్ సమ్మిట్ కు ప్లాన్ చేశారు.ప్రపంచ స్థాయి ప్రతినిధులు హాజరయ్యే గ్లోబల్ సమ్మిట్ కు ఫ్యూచర్ సిటీకి ప్రత్యేక గుర్తింపు దక్కనుంది.ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న ప్రాంగణంలో ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీజీ ఐసీసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి స్వయంగా పరిశీలించారు. మొదట ఏరియల్ వ్యూ ద్వారా సమ్మిట్ ప్రాంగణాన్ని సీఎం రేవంత్ వీక్షించారు. అనంతరం గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో ప్రతీ హాల్, వివిధ సదస్సులు, స్టాళ్ల కోసం ఏర్పాటు చేసిన హాళ్లను నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్, ఇతర కార్యక్రమాలకు సంబంధించి ప్రదర్శించనున్న డిజిటల్ స్క్రీనింగ్ ను వీక్షించారు.సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సమ్మిట్‌కు హాజరవుతున్నందున స్వాగత ఏర్పాట్లు, వసతి, ఇతర సదుపాయాల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సీఎం అధికారులకు సూచించారు. సీటింగ్, ఫైర్ సేఫ్టీ, వాహన రాకపోకలు, ఇంటర్నెట్ ఇలా ప్రతి అంశంలో తీసుకున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



ప్రాంగణంలో గంటపాటు అన్ని అంశాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,జయవీర్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ ప్రత్యేక అధికారి శంశాంక్,ఇతర అధికారులు పాల్గొన్నారు

# ప్రగతి ధర్మారంలో హోటల్ అంజమ్మ సేవలు..

### - సర్పంచ్ బరిలో అంజమ్మ కుమారుడు శ్రీనివాస్ గౌడ్
### -నాల్గు దశాబ్దాలుగా సేవ కార్యక్రమాలు.
### -గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా.. అంజమ్మ సహాయం.
### - సేవ, గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం
### -:ప్రగతి ధర్మారం సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్



మెదక్, డిసెంబర్ 7 :మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో హోటల్ అంజమ్మ తెలియని వారు ఉండరు. అంజమ్మ గత నాలుగు దశబ్దాలుగా తనకు తోచిన విధంగా గ్రామస్తులకు సహకారం అందిస్తూ మంచి పేరు సంపాదించారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో అంజమ్మ కుమారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవడం గ్రామ రాజకీయాలకు కొత్త ఊపునిచ్చింది. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రమ శిక్షణతో పని చేస్తూ, గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నారు. గతంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పని చేస్తూ గ్రామ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకున్నారు. అయితే శ్రీనివాస్ గౌడ్ తల్లి హోటల్ అంజమ్మ గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చినా అంజమ్మ వెంటనే సహాయం అందించేవారని గ్రామస్థులు గుర్తు చేసుకుంటున్నారు. పెళ్లిళ్లకు పుస్తెమెట్టలు, బట్టలు, ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు భోజనం, మందులు అందించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో అంజమ్మ దాదాపు ప్రతి ఇంటి మనస్సులో స్థానం సంపాదించింది. పేదలకు భరోసా, అవసరంలో అండగా నిలిచే ఆ అంజమ్మతనదైన విలువలు, మానవీయతను చాటుకున్నారు. గ్రామంలో అంజమ్మ పేరు చెప్పగానే “సాయం చేసే మనిషి“ అనే గుర్తింపు వెంటనే వస్తుంది. ఈ సేవా పరంపరే ఇప్పుడు శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ పోరులో ప్రధాన బలం అవుతోంది. గ్రామ ప్రజలు చెబుతున్న మాటల్లోనూ ఇదే స్పష్టమవుతోంది. అంజమ్మ చేసిన సేవలు మేము మరవం. ఆమె కొడుకు శ్రీనివాస్ గౌడ్ కూడా అదే నిబద్ధతతో గ్రామం కోసం పని చేస్తాడు. ఈసారి ఆయన గెలుస్తాడని మా నమ్మకం పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. తమ కుటుంబం చేసిన సేవలకు ప్రతిఫలం ఇవ్వాలనే భావన గ్రామ ప్రజల్లో కనిపిస్తోంది. అంజమ్మ చేసిన మానవీయ సేవలు, శ్రీనివాస్ గౌడ్ నాయకత్వ సామర్థ్యం కలిసిపోవడంతో ఆయన విజయం సాధ్యం అని పలువురు పేర్కొంటున్నారు. ప్రగతి ధర్మారం సర్పంచ్ పోటీ ఈసారి సేవా విలువలు, విశ్వాసం, గ్రామాభివృద్ధి ఆధారంగా సాగుతుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



# కానుకుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాట సుధాశ్రీనివాస్ గౌడ్

### సర్పంచ్ అభ్యర్థి పెంటారెడ్డిని గెలిపించండి : కాట సుధ



హైదరాబాద్, డిసెంబర్ 7 :గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇప్ప పెంటారెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసి వారి అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# నాటక రంగాన్ని అభివృద్ధి చెయ్యాలి

### -బత్తుల శివయ్య, కొడాలి ఇశ్రాయేలు

?

గన్నవరం, డిసెంబర్ 7

:నాటక రంగాన్ని అభివృద్ధి చెయ్యాలని గన్నవరం నాట్యకళా మండలి ఆర్గనైజర్ బత్తుల శివయ్య,కొడాలి ఇశ్రాయేలు అన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతి సందర్భంగా భాషా సాంస్కృతి సౌజన్యంతో కళామ్మ తల్లి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 4వ తేదీ నుండి 6 వతేది రాత్రి వరకు గన్నవరం లోని దళితవడలో నాటక ప్రదర్శనలు చేశారు.ఈ సందర్భంగా శివయ్య, ఇశ్రాయేలు మాట్లాడుతూ నాటక రంగం ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో టెక్నాలజీ మారిపోయిందని,ఫోన్లు,సినిమాలతో యువత కొనసాగుతున్న తరుణంలో నాటక రంగంలో ఆధారపడి ఉన్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదే విధంగా నాటక రంగంలో నమ్ముకున్న వారిని ఆదుకోవాలని కోరారు. శివయ్య ఆధ్వర్యంలో4 వ తేదీ గమే పాఖ్యానమం,5తేదీ సత్య హరిశ్చంద్ర,6 వ తేదీ బాల నాగమ్మ, ప్రదర్శన లు కొనసాగాయి.ఈ కార్యక్రమాలను కొన్ని వందల మంది తిలకించారు.



# సాంకేతిక సమస్యతో గోదావరి నది మధ్యలోనే ఆగిపోయిన పంటు.

కోనసీమ, డిసెంబర్ 7 ):అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలోని



సఖినేటిపల్లి, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య ఉన్న రేవు నుంచి నిత్యం వేలాదిమంది పంటు పై రాకపోకలు సాగిస్తారు. ఆదివారం ఉదయం నరసాపురం వైపు నుంచి సఖినేటిపల్లి రేవుకు వస్తున్న పంటు సాంకేతిక సమస్యలతో సుమారు అరగంటసేపు గోదావరి మధ్యలోనే ఆగిపోయింది, పంటులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ ఆందోళన గురయ్యారు. మరొక పంటుకి తాడు కట్టి ఒడ్డుకి తీసుకువచ్చారు. ఈ ఘటన సమయంలో పంటులో సుమారు 80 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా పంటును నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. దీనిపై అధికారులు కనీసం రక్షణ చర్యలు ఏవిధంగా ఉన్నాయని పట్టించుకోకుండా పంటు పాటదారులకు వత్తాసు పలుకుతూ ఉంటున్నారు.

# సింగరేణిని లాభాలలో నడిపిన కార్మికులు.. నేడు నిర్లక్ష్యంలో

మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 7 :సింగరేణి సంస్థను నిర్మించి, పారిశ్రామిక రంగంలో బలోపేతం చేసి, రెక్కలు ముక్కలు చేసుకుని లాభాల దిశగా నడిపించిన బొగ్గు గని విశ్రాంత కార్మికులు నేడు నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఐఎన్టియుసి జాతీయ నాయకులు జెట్టి శంకర్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం విశ్రాంత కార్మికుల సమస్యలపై స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు. సంస్థ అభివృద్ధి కోసం పనిచేసిన కార్మికుల విశ్రాంత జీవితంలో కనీస వైద్యానికి నోచుకోక, పెన్షన్ సరిపోక ఉరికొయ్యాలపై వేలాడుతున్నారని ఆందోళన చెందారు.ఒకప్పుడు 10శాతం మాత్రమే ఉన్న సింగరేణి లాభాలు ఇప్పుడు 34శాతంకి చేరినా, ఆ లాభాల్లో విశ్రాంత కార్మికుల సంక్షేమం శూన్యం అని వివరించారు. వన్ ఫ్యామిలీ, వన్ విజన్, వన్ మిషన్ అని ప్రకటిస్తున్న సంస్థ నినాదంలో విశ్రాంత కార్మికులకు చోటులేదని విమర్శించారు. అసమాన వైద్య సదుపాయాలుఅధికారులకు రూ. 25 లక్షల వైద్య పరిమితితో పాటు ఏటా రూ. 36,000 వైద్య భత్యం, కార్మికులకు కేవలం రూ. 8 లక్షల వైద్య పరిమితి విధించడం సరికాదన్నారు. ప్రాణానికి కూడా హోదా ప్రమాణాలు పెట్టడం న్యాయమా? అని ప్రశ్నించారు. గ్రాట్యూటీ తేదీల అమల్లో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2016,అధికారులకు 2017 నుండి అమలైందని, కార్మికులకు మాత్రం



2018 నుండి అమలు చేసి తీవ్ర నష్టానికి గురి చేశారన్నారు. సంస్థ భారీ లాభాలు ఆర్జిస్తున్నా, విశ్రాంత కార్మికుల సంక్షేమం పూర్తిగా విస్మరించబడిందని మండిపడ్డారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సమీక్ష తప్పనిసరిగా జరపాలని పేర్కొన్నారు. మెడికల్ కార్డు పరిమితితో సంబంధం లేకుండా కార్మికులకు, విశ్రాంత ఉద్యోగులకు పూర్తి ఉచిత అపరిమిత వైద్యం అందించాలని, గ్రాట్యూటీ పెంపును 2016 నుంచే కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విషవాయువులు, దుమ్ము, ధ్వని కాలుష్యం, గని ప్రమాదాల మధ్య నిత్యం పోరాటం చేసే బొగ్గు గని కార్మికుడు యుద్ధ సైనికుడితో సమానమని కొనియాడా. బి. జనక్ ప్రసాద్ సారధ్యంలో హైదరాబాద్ లో సింగరేణి కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు ద్వారా మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వంతో చర్చిస్తున్నామని వివరించారు. యాజమాన్యం విశ్రాంత ఉద్యోగులకు అపరిమిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

# రెడ్ సారీలో మరింత అందంగా..!



సౌత్ ప్రేక్షకులకు పెద్దగా తెలియక పోవచ్చు కానీ నార్త్ ఇండియన్ ప్రేక్షకులకు షామా సికిందర్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈమె ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన షామా సికిందర్ ఎన్నో ఎత్తు పల్లాలను చవి చూసింది. అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంది, దారుణమైన ఫ్లాప్స్ ను చవిచూసింది. ముఖ్యంగా ఈమె బుల్లి తెరపై స్టార్‌డంను దక్కించుకుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా ఈమెను చూసి ఎంతో మంది ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. బుల్లి తెర నుంచి వెండి తెరపై ఈమె ప్రయాణం సాగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా నార్త్ ఇండియా నుంచి సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకుల్లోనూ గుర్తింపు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తోంది. షామా సికిందర్ సోషల్ మీడియా ఫాలోయింగ్... ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న షామా సికిందర్ ఎప్పటికప్పుడు తన కొత్త అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతూ ఉంటుంది. ఆమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. బాలీవుడ్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు ఆకట్టుకుంటూ ఉంటాయి. అందుకే ఈమె ఫోటోలు చూసిన చాలా మంది సోషల్ మీడియాలో ఇంత అందంగా ఉన్నారు ఎందుకు సినిమాల్లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకోలేక పోయారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన అందమైన రూపంతో పాటు పాటు, తన విభిన్నమైన ఔట్ ఫిట్ కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందమైన ఫోటోల కారణంగా వార్తల్లో నిలిచింది. ఇందుకే షామా సికిందర్ అందగత్తె అనే విధంగా అందంగా ఫోటోలో కనిపిస్తోంది. రెడ్ సారీలో అందంగా... సాధారణంగానే ముద్దుగుమ్మలు చీర కట్టులో కాస్త ఎక్స్ పోజ్ చేస్తే వైరల్ కావడం పరిపాటిగా వస్తుంది. ఇక షామా సికిందర్ వంటి ముద్దుగుమ్మలు చీర కట్టి, అది కూడా రెడ్ సారీ కావడంతో చూపు తిప్పనివ్వడం లేదు. క్లీ వేజ్ షో చేస్తూ రెడ్ సారీ లో షామా సికిందర్ పిచ్చెక్కిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్నారు ఏంటి మేడం అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసులో సాధారణంగా అందం తగ్గుతూ ఉంటుంది. కానీ మీ కెరీర్ ఆరంభంతో పోల్చితే ఇప్పుడే మరింత అందంగా ఉన్నారు అంటూ ఈ అమ్మడి అందం గురించి ప్రముఖంగా సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫోటోలు చూసిన తర్వాత బాలీవుడ్ నుంచి ఈమెకు ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్‌లో వరుస సినిమాలు... సుదీర్ఘ తన కెరీర్‌లో చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా బాలీవుడ్‌లో మంచి పేరును సొంతం చేసుకుంది. ఆమె ఓకే చెప్పాలి కానీ వరుసగా ఆఫర్లు వస్తాయి అనేది చాలా మంది అభిప్రాయం. కానీ షామా సికిందర్ ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. ఆమె పాత్రకు ప్రాధాన్యత ఇస్తుంది. గ్లామర్ పాత్రలకు, ఇలా వచ్చి అలా వెళ్లే పాత్రలకు, కథలో ప్రాధాన్యత లేని పాత్రలకు ఆమె నో చెబుతుందట. అందుకే ఆమె సినిమాల సంఖ్య చాలా తక్కువగా ఉంటుందని అంటారు. ముందుగా ఆమె బాలీవుడ్‌లో అడుగు పెట్టినప్పటికీ వచ్చే ఆఫర్ల విషయంలో అసంతృప్తి కారణంగా బుల్లి తెరపై అడుగు పెట్టింది. అక్కడ తనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు దక్కడం వల్లే అటు వైపు నుంచి ఈ అమ్మడు ప్రేక్షకులను అలరించే ప్రయత్నాలు చేసిందని అంటారు. అందుకే ఈ అమ్మడు బుల్లి తెర స్టార్‌గా నిలిచింది



## రుక్కు కోసం స్టార్స్ వెయిటింగ్..?

కన్నడ భామ రుక్మిణి వసంత్ ఇప్పుడు సూపర్ ఫామ్ కొనసాగిస్తుంది. కన్నడలో అమ్మడు చేస్తున్న సినిమాలు సూపర్ హిట్ అవ్వడమే కాదు ఆమెకు సౌత్ లో బీభత్సమైన క్రేజ్ తెచ్చాయి. కాంతారా చాప్టర్ 1లో కనకావతి రోల్ లో అమ్మడి పర్ఫార్మెన్స్, గ్లామర్ అన్నీ రుక్మిణికి మరింత పాపులారిటీ తెచ్చాయి. అందుకే అమ్మడికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ఆల్రెడీ ఈ అమ్మడు ఎన్ టీ ఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ ప్రాజెక్ట్ లో నటిస్తుంది. ఈ సినిమాలో రుక్మిణికి కూడా మంచి రోల్ దక్కినట్టు తెలుస్తుంది. టాలీవుడ్ లో వరుస స్టార్ హీరోలతో రుక్మిణి వసంత్.. రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ తర్వాత టాలీవుడ్ లో వరుస స్టార్ హీరోలతో జత కట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. అమ్మడికి తెలుగులో కూడా సూపర్ క్రేజ్ ఏర్పడింది. రష్మిక, పూజా హెగ్దే లాంటి వాళ్లను వెనక్కి నెట్టి రుక్మిణి ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉంటుంది. అందుకే స్టార్స్ కూడా ఆమెకే ఓటేస్తున్నారు. రుక్మిణి వసంత్ ఎన్ టీ ఆర్ సినిమా రిలీజ్ అవ్వడమే ఆలస్యం నెక్స్ట్ లిస్ట్ లో అల్లు అర్జున్, రామ్ చరణ్ కూడా ఉన్నారని తెలుస్తుంది. సుకుమార్ చరణ్ కాంబినేషన్ సినిమాలో రుక్మిణి వసంత్ నే హీరోయిన్ గా తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇక అల్లు అర్జున్, అట్లీ మూవీ తర్వాత నెక్స్ట్ సినిమాకు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న రుక్మిణి వసంత్ నే తన సినిమాలో తీసుకోవాలనే ప్లానింగ్ ఉందట. సో రుక్మిణి ఈ కొత్త జోడీలు ఫ్యాన్స్ కి సూపర్ ఎంటర్టైన్మెంట్ అందిస్తాయి. ఐతే రుక్మిణి వసంత్ కేవలం స్టార్ హీరోలతోనే కాదు తెలుగులో మంచి లవ్ స్టోరీస్ చేయాలని ఆడియన్స్ కోరుతున్నారు. సప్త సాగరాలు దాటి సినిమాలో ప్రియ పాత్రలో.. సప్త సాగరాలు దాటి సినిమాలో ప్రియ పాత్రలో అలరించిన రుక్మిణి తెలుగులో కూడా అలాంటి లవ్ స్టోరీస్ ని చేస్తే బెటర్ అని భావిస్తున్నారు. కమర్షియల్ సినిమాలు చేసినా ఆమె మార్క్ నటనతో ఆకట్టుకుంటే మాత్రం రుక్మిణి నెక్స్ట్ టాలీవుడ్ బిగ్ స్టార్ అయ్యే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది కానీ అది ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. అందుకే ఎన్ టీ ఆర్ సినిమాతో అమ్మడు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలని ఫిక్స్ అయ్యింది. కన్నడలో పాపులారిటీ ఉన్న రష్మిక తెలుగులో కాస్త ఫామ్ రాగానే అక్కడ సినిమాలు తగ్గించింది ఐతే రుక్మిణి మాత్రం తెలుగు సినిమాలు చేసినా కూడా కన్నడ ఛాన్స్ లను మాత్రం అసలు వదిలేదని అంటుంది. మరి అమ్మడు అక్కడ ఇక్కడ ఎలా బ్యాలెన్స్ చేస్తుంది అన్నది చూడాలి

## ప్రశాంత్ నీల్ తో అక్కినేని అఖిల్ డిస్కషన్!



కెరీర్‌లో సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న యంగ్ హీరో అక్కినేని అఖిల్ తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం 'లెనిన్' అనే చిత్రంలో నటిస్తున్న ఆయన, తాజాగా 'కేజీఎఫ్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో సమావేశం కావడం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ భారీ యాక్షన్ చిత్రం రాబోతోందంటూ వార్తలు ఊపందుకున్నాయి. అయితే, ఈ వార్తలపై తాజాగా మరో సమాచారం బయటకు వచ్చింది. అఖిల్‌తో సినిమా రాబోతున్న మాట వాస్తవమే అయినా, దానికి దర్శకత్వం వహించేది ప్రశాంత్ నీల్ కాదని తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వ బృందంలోని ఓ కీలక సభ్యుడు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు ఫిలింనగర్‌లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన సమావేశం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక చర్చల కోసమేనని సమాచారం. ఈ భేటీలోనే దర్శకుడి ఎంపికపై కూడా ఓ స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ టీం నుంచి తుది నిర్ణయం వెలువడగానే, దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి, వరుస అపజయాల తర్వాత అఖిల్ ఈసారి కన్నడ ఇండస్ట్రీకి చెందిన సాంకేతిక బృందంతో పనిచేయనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రామ్ చరణ్ -బన్నీ కలిసేదెప్పుడు! కలిపేదెవరు?



మల్టీస్టారర్ అన్నది తెలుగు సినిమాకిప్పుడు చిన్న పదంలా మారిపోయింది. కలిసి పనిచేయడానికి స్టార్ హీరోలెవరు వెనుకాడుటం లేదు. హీరోల ఇమేజ్ తగ్గ కథ కుదరాలేగానీ మ్యాకప్ వేసుకోవాడినికి సిద్ధమంటూ ముందుకొస్తున్నారు. సీనియర్ హీరోల నుంచి తర్వాత తరం హీరోల వరకూ ఎవరూ వెనక్కి తగ్గడం లేదు. ఇప్పటికే ఎన్టీఆర్-రామచరణ్ పని చేసారు. విక్టరీ వెంకటేష్-వరుణ్ తేజ్ ఓ సినిమా చేసారు. వెంకటేష్-మహేష్ కాంబోలో ఓ సినిమా వచ్చింది. వెంకీ-పవన్ కళ్యాణ్ కూడా కలిసి పని చేసారు. చిరంజీవి-వెంకటేష్ కూడా ఓ సినిమా కలిసి చేస్తున్నారు. ఇద్దరు పాన్ ఇండియా స్టార్లే: ఇలా ఇన్ని క్రేజీ కాంబినేషన్లు సెట్ అయ్యాయి? బన్నీ -చరణ్ కాంబినేషన్ ఎప్పుడు సెట్ అవుతుంది? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. ప్రస్తుతం తెలుగు సినిమా పాన్ ఇండియాలో సత్తా చాటుతోన్న నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోపై చర్చమొ దలైంది. ఆర్ ఆర్ ఆర్ తో చరణ్ పాన్ ఇండియాను దాటి గ్లోబల్ రేంజ్ కి రీచ్ అయ్యాడు. పుష్ప సినిమాతో బన్నీ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంతో ఇంటర్నేషనల్ కి రీచ్ అవుతాడు. ఇలా ఇద్దరు స్టార్లు మార్కెట్ పరంగా అంతకంతకు విస్తరించడం అన్నది అభిమానులకు ఎంతో సంతోషకరమైందే. ఎవడు తో తొలిసారి: కానీ అంతకన్నా మించి ఆనందాన్నిపంచేది చరణ్-బన్నీ కలిసి పని చేయడం అన్నది. తమ అభిమాన తారలిద్దర్నీ ఒకే ఫ్రేమ్ లో చూడాలని అభిమానులు ఇప్పటి నుంచి కాదు కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. దశాబ్దాలు మారు తున్నా? ఆ సన్నివేశం మాత్రం చోటు చేసుకోవడం లేదు. గతంలో రామ్ చరణ్ హీరోగా నటించిన ఎవడు లో బన్నీ నటించాడు. కానీ అది కాసేపు కనిపించే పాత్ర మాత్రమే. ఫుల్ లెంగ్త్ రోల్ కాదు. అదీ ఇన్నో వేటివ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేసిన చిత్రం కావడంతో సాధ్యమైంది. ఆ ద్వయం కోసం ఆయనే దిగాలా: అలాంటి సమయంలో చేసిన చిత్రమే %-%ఎవడు%-%. మరి ఈసారి ఇద్దరు కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నారా? అన్నది తెలియాలి. మరి ఆ కాంబినేషన్ ని కలిపేది ఎవరు? వారి ఇమేజ్ కు తగ్గ స్టోరీ ఏ రైటర్ తో సాధ్యమవుతుందో చూడా లి. కానీ అదంత వీజీకాదు. ప్రస్తుతం ఇద్దరు పాన్ ఇండియా స్టార్లు కాబట్టి రాసే కథ ఆ రేంజ్ లో ఉండాలి. వాళ్ల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని కలం కదలాలి. అంత టి సత్తా ఉన్న రైటర్ ఎవరు? అంటే విజయేంద్ర ప్రసాద్ మాత్రమే కనిపిస్తున్నారు

